రైతే దేశానికి భరోసా
వ్యవసాయమే ప్రగతికి బాటిదీ


రైతు బలం... దేశం బలం

తెలుగు రాష్ట్రాల
రైతన్నల కోసం...
రైతన్నల గొంతుక

- సంచిక : 01
- సంపుటి : 01
- తేదీ : 23-07-2026 బుధవారం
- పేజీలు : 08

# ఆద్రిత

వ్యవసాయ పత్రిక
(టీ మీడియా అనుబంధం)

వ్యవసాయ సమాచారం | సేంద్రియ సమాచారం | వాతావరణ సమాచారం | మార్కెట్ ధరలు | పశుసంరక్షణ సమాచారం | వ్యవసాయ ప్రణాళిక


Published From : Hyderabad, Telangana
www.tmedia.in | info@tmedia.in


రైతు సంక్షేమం | వ్యవసాయం అభివృద్ధి | గ్రామీణ ప్రగతి | ఆహార భద్రత | సమగ్ర భారత్

Follow Us :

# 45 రోజులకే పంట.. విరగ కాపు..

తెలుగు రాష్ట్రాల్లో కూరగాయల పంటల సాగులో చిక్కుడు ప్రధానమైనది. ఇది తక్కువ సమయంలోనే చేతికి వస్తూ, మార్కెట్లో ఎప్పుడూ స్థిరమైన ధరను కలిగి ఉండటం వల్ల రైతుల ఆదాయానికి ప్రధాన వనరుగా నిలుస్తుంది.

ఈ ప్రయోజనాలను అందిపుచ్చుకుంటూ, ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన రైతు వీరమల్ల రాము హైబ్రిడ్ చిక్కుడు సాగులో మంచి విజయాన్ని సాధిస్తున్నారు. ప్రతి ఏటా ఎకరం విస్తీర్ణంలో చిక్కుడు సాగు చేస్తూ, లాభాలను ఆర్జిస్తున్న ఆయన అనుభవం అనేక మందికి స్ఫూర్తిదాయకం.



## చిక్కుడు రకాలు

చిక్కుడులో ప్రధానంగా రెండు రకాలు ఉన్నాయి.

- పందిరీ చిక్కుడు
- పాద చిక్కుడు

పందిరి చిక్కుడుకు పెట్టుబడి కొంత అధికంగా ఉంటుంది. నాటిన నాలుగు నెలల తర్వాత దిగుబడి ప్రారంభమవుతుంది.



# సాఫ్ట్‌వేర్ జాబ్ వదిలేశాడు.. ఆవులతో అద్భుతం చేస్తున్నాడు..

ప్రకృతి ఇచ్చిన ప్రతి దానికి ఒక సంబంధం ఉంటుంది. మట్టికి పంటతో, పంటకు పశువులతో, పశువులకు రైతుతో. ఈ సహజ బంధాన్ని తిరిగి జీవంతో నింపుతున్నాడు అనంతపురం జిల్లా అక్కంపల్లి గ్రామానికి చెందిన యువ రైతు సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి.

ఉన్నత విద్యను అభ్యసించి, సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం చేసినా, ఆయన మనసు మాత్రం మట్టి వైపు లాగింది. ఉద్యోగ జీవితాన్ని త్యజించి, ప్రకృతి వ్యవసాయాన్ని తన జీవన మార్గంగా ఎంచుకున్న ఆయన విజయగాథ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తోంది.

సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి ఎంసిఏ పూర్తి చేసి, కొంతకాలం పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో పనిచేశారు. మంచి జీతం, నగర జీవితం వంటి సౌకర్యాలు ఉన్నప్పటికీ, ఆయన మనసు పల్లె నేల వైపే మళ్లింది. చివరకు ఉద్యోగాన్ని వదిలి సొంత ఊరికి వచ్చి వ్యవసాయాన్ని నమ్మారు.

సాధారణ వ్యవసాయం కాకుండా, ప్రకృతితో కలిసి సాగే జీవన విధానం ప్రకృతి వ్యవసాయాన్ని ఆయన అనుసరిస్తున్నారు.

> ప్రకృతి వ్యవసాయానికి పునాది పశుసంపదే అని బలంగా విశ్వసించిన సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి దేశీ ఆవుల పెంపకాన్ని ప్రారంభించారు. మొదట్లో కేవలం రెండు, మూడు ఆవులతో మొదలైన ఈ ప్రయాణం, ఆయన కృషి, నిబద్ధతతో ఇప్పుడు 26 ఆవుల వరకు విస్తరించింది.

# తెలంగాణ రైతులకు కేంద్రం గుడ్‌న్యూస్..మంత్రి కిషన్ రెడ్డి కీలక ప్రకటన



తెలంగాణ రైతులకు ఊరట నిచ్చే కీలక నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025-26కు సంబంధించి తెలంగాణ నుంచి సేకరించే బియ్యం పరిమాణాన్ని 35 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.



అంటే అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సేకరించేందుకు అనుమతి ఇచ్చింది.

ఇది సుమారు 64 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యానికి సమానమని కేంద్రం వెల్లడించింది. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది.